**మేడిపల్లి విశాల భారతి:** మేడిపల్లి డివిజన్ 9వ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా తుంగ తుర్తి రవి నియమితులైన సందర్భంగా, మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతిని ధులు రవిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ, గత కొంతకాలంగా పాత్రికేయులు తనకు అంది స్తున్న సహకారానికి కృతజ్ఞత లు తెలిపారు. తన ఎదుగుద లలో పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని, అందుకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రె స్ పార్టీని క్షేత్ర స్థాయిలో మరిం త పటిష్టం చేసేందుకు, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వా మిని అవుతూ నిరంతరం శ్రమిస్తా నని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భం గా రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జె హెచ్ 143 సభ్యులు సోమయ్య, నాగభూషణ్ చారి, కిషోర్, నవీన్ కుమార్, రఘు, బ్రహ్మం మల్లేష్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు తలనొప్పిగా 'ఇంటి పోరు'!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని అధిష్టానం గట్టిగా చెప్తున్నా క్షేత్రస్థాయి నేతల్లో అస్సలు మార్పు రావడం లేదు. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతు కాకుండా జాగ్రత్తలు చూసుకోవాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పదే పదే ఆదేశిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రస్తుతం హస్తం పార్టీని వేధిస్తున్న 'ఇంటి పోరు' రాష్ట్ర నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఒకరిపై ఒకరు బహిరంగంగా విమర్శలు చేసుకోవడం, వీధులకెక్కి రచ్చ చేయడం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాల్సిన అధికార పక్షం, సొంత పార్టీలోని గ్రూపు తగాదాలను సర్దుమణిగించడానికే ఎక్కువ సమయాన్ని కేటాయించాల్సి వస్తోంది. ఆధిపత్య పోరును నివారించడం పార్టీ పెద్దలకు సవాల్‌గా మారింది. ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ స్టేట్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ



చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎంతగానో చెప్తున్నారు. నాయకత్వం ఎంతగా మొత్తుకుంటున్నా క్షేత్రస్థాయిలో నేతల మధ్య పొలిటికల్ వార్ నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంది. వివిధ జిల్లాల్లో మంత్రులకు, జిల్లా పార్టీ అధ్యక్షులకు మధ్య అస్సలు పొసగడం లేదు. ప్రత్యర్థుల నుంచి ఎదురయ్యే విమర్శల కంటే సొంత పార్టీలోని ఈ అంతర్గత కలహాలే కాంగ్రెస్ శ్రేణులను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఈ తరహా వర్గ పోరు చివరికి ప్రభుత్వంపైనే ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని రాజకీయ నిపుణులు స్పష్టంగా విశ్లేషిస్తున్నారు. ఇది పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తూ తీవ్ర నష్టాన్ని చేకూరుస్తోంది. రాష్ట్ర నాయకత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జిల్లాల వారీగా చూస్తే వివాదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కామారెడ్డి జిల్లాలో సీనియర్ నేత షబ్బీర్ అలీ వర్సెస్ చంద్రశేఖర్ రెడ్డి మధ్య తీవ్ర విభేదాలు నడుస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ మధ్య సమన్వయం లోపించింది. అదే జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మందుల సామేలు వర్సెస్ స్థానిక నేతల మధ్య పంచాయితీ కాంగ్రెస్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వివాదాలు ఇంకా కొనసాగుతుండగానే తాజాగా వరంగల్ జిల్లాలో మాజీ మంత్రి కడియం శ్రీహరి వర్సెస్ ప్రస్తుత మంత్రి కొండా సురేఖ మధ్య కొత్తగా విభేదాలు రాజుకున్నాయి. బాధ్యతాయుతమైన ఉన్నత స్థానాల్లో ఉంటూ ఆదర్శంగా నిలవాల్సిన సీనియర్ నాయకులే వివాదాలకు కేంద్ర బిందువులుగా మారుతుండటం గమనార్హం. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర గందరగోళానికి లోనవుతున్నారు. ఇది ఆందోళనకరం. ప్రతిపక్షాలు కాదు, సొంత నాయకుల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరేనని పలువురు విశ్లేషిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు చాలా ముందే ఈ 'ఇంటి పోరు' మొదలైంది. నేతల మధ్య వ్యక్తిగత విభేదాలు, జిల్లాలపై పట్టు కోసం సాగుతున్న గ్రూపు తగాదాలు, పార్టీలో పెత్తనం కోసం జరుగుతున్న కుమ్ములాటలు ప్రతిచోటా నిత్యకృత్యం అయ్యాయి. ఈ అంతర్గత పంచాయితీలు ఎప్పుడు ముగుస్తాయో తెలియక నిబద్ధత కలిగిన సిన్సియర్ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం తన విలువైన సమయాన్ని ఎక్కువగా వెచ్చించాల్సి వస్తోంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది సంక్షేమ పథకాలు, పాలనపై దృష్టి పెట్టిన పార్టీ, ఇప్పుడు అంతర్గత సంక్షోభం అనే సవాల్‌ను ఎదుర్కొంటోంది.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

- తక్షణమే విద్య హక్కు చట్టం అమలు చేయాలి
- ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల బోర్డు ఏర్పాటు చేయాలి
- పెండింగ్ లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి
- విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి




**అడవిదేవులపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 10వ తేదీన విద్యార్థి సంఘాల SFI,AISB, AIFDS, AISF ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ గవర్నమెంట్ పాఠశాలలు కళాశాలలను పూర్తిస్థాయి సంపూర్ణంగా బంద్ కు , ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు.కొర్ర శివ నాయక్ , మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4వేలకు కుదించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచనను మానుకోవాలని విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని ఇప్పటివరకు కేటాయించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి అలసత్వం వహించడం అనేది విద్యాశాఖ అని నిర్వీర్యం చేసే ఆలోచనలో భాగమే అని వారు ఆరోపించారు, తక్షణమే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని అదే విధంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి అక్షయపాత్ర ఇస్కాన్ మన సంస్థను కాకుండా మహిళా సంఘాలకు కేటాయించాలని వారు కోరారు, ఖాళీగా ఉన్న టీచరు ఎంఈఓ డిఈఓ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని EP 2020 తెలంగాణ రాష్ట్రం అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం చేయాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎప్పటినుంచి ఉన్నటువంటి డిమాండ్ ను ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా ఆలోచన చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. బడ్జెట్ పాఠశాలకు ప్రభుత్వం సహకరించాలని ప్రైవేట్ పాఠశాలలను కేటగిరీలు విభజించి ఫీజులు నిర్ణయించాలని రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు 10,500 కోట్ల పైగా నిధులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ నిధులు విడుదల చేయకపోవడం వలన లక్షల మంది ప్రైవేటు డిగ్రీ పీజీ మరియు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించలేని పరిస్థితిలో విద్యాసంస్థలు యాజమాన్యాలు ఉన్నాయని వాటిని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 7 8 9 తీసుకువచ్చి ఉపకార వేతనాలను పథకాన్ని ఎత్తివేయాలి అనుకుంటున్నారని దీని ఉపసంహరించికోవాలని చెప్పి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైందని భవిష్యత్తులో ఇప్పుడున్నటువంటి ఈ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ నిర్వహించి ముందుకు వెళ్లడంలో వెనకకు పోమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల SFIనాయకులు శివమని, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరు

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**విశాలభారతి గోదావరిఖని:** రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రజల మద్దతు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ఉద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు KTR, హరీష్‌రావు సింగరేణి బొగ్గు అంశం, కన్నెపల్లి అంశాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి, దోపిడీకి గురిచేసిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆరోపించారు. మెడికల్ దందా ద్వారా టీబీజీకేఎస్ నాయకులు కోట్ల రూపాయలు దోచుకున్న వ్యవహారంలో గత ప్రభుత్వ హయాంలోనే విజిలెన్స్ విచారణ జరిపి అరెస్టులు చేసిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో గడీల పాలన ఉంటే, ప్రస్తుతం ప్రజల కోసం పనిచేసే ప్రజాపాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో అనేక కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షా భావంలో ప్రత్యామ్నాయ పంటలే రైతులకు మేలు

**మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్**



**మరిపెడ,విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బాల్ని ధర్మారం గ్రామంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి విధానాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల భూసారం కాపాడబడటంతో పాటు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. ఇరిగేషన్ శాఖకు చెందిన ఏఈఈ ఎన్. శ్రీకాంత్ రైతులకు ప్రభుత్వ సూచనలు, శాఖ అందిస్తున్న సేవలు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పంట నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు.వర్షాభావ పరిస్థితుల్లో రైతులు పెసర్లు, కందులు, మినుములు, బొబ్బర్లు, జొన్నలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జై. స్రవంతి, గ్రామ సర్పంచ్ జ్యోతి మధు బండ, రైతులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతులు అధికారులు ఇచ్చిన సూచనలను ఆసక్తిగా విని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అధికారులు వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాస్త్రీయ సాగు విధానాలను పాటించాలని రైతులకు పిలుపునిచ్చారు.

## విద్యార్థి సంఘాల బంద్‌కు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు



- విద్య–వైద్య రంగాల పరిరక్షణకు రాజీలేని పోరాటాలు..!
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

**మరిపెడ విశాల భారతి:** విద్య, వైద్య రంగాలు ప్రజల ప్రాథమిక హక్కులని, వాటి పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా రాజీలేని పోరాటాలు నిర్వహించనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పేర్కొన్నారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కెవిపిఎస్ సామాజిక ఉద్యమం తరుపున ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లచ్చయ్య మాట్లాడుతూ, విద్య అనేది సామాజిక అభివృద్ధికి మూలస్తంభమని, గ్రామీణ పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలే ఆశాకిరణాలని అన్నారు. రాష్ట్రంలో వేలాది పాఠశాలలను మూసివేసి వాటి స్థానంలో పరిమిత సంఖ్యలో కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తను ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పల్లెల్లో విద్యా సదుపాయాలు తగ్గిపోతే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన విద్య అందకపోతే సామాజిక అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాల విస్తరణ పేరుతో సంక్షేమ హాస్టళ్లను బలహీనపరిచే చర్యలు సరికాదని, పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రతి విద్యా అవకాశాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా పరిశీలించాలని కోరారు. వైద్య రంగంపై మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది, మందులు, పరీక్షా పరికరాల కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు సెప్టెంబరు నెలలో డెంగ్యూ, విష జరాల బారిన పడతారని, వారందరికీ సరిపోను బెడ్లు లేక నేలపై పడబెట్టిన పరిస్థితులు చాలా సందర్భంలో జిల్లా స్థాయి హాస్పిటల్ లో కనిపించినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న ఆచరణలో పేదలకు మెరుగైన వైద్యం అందటం లేదని విమర్శించారు. తదితర అంశాల పైరాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, మండలాల్లో విద్యా, వైద్య రంగాల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. జూన్ 15 న పాఠశాలలు ప్రారంభమైన నేటికీ కొన్ని పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, అవసరమైన సౌకర్యాలు లేవని విమర్శించారు, ప్రతి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్, మాజీ జిల్లా నాయకులు గుండ గాని మధుసూదన్, పి డి ఎస్ యు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జన జాగరణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు.. జులై 28 న ములుగు కి రానున్న యాత్ర**




**వాజేడు, విశాలభారతి:** సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జన జాగరణ యాత్ర గోడ పత్రికను ఈరోజు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర రావు మరియు ప్రధానోపాధ్యాయులు ఆనంద రావు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా PRTU TS బాధ్యులు ,జన జాగరణ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇరు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ని పునరుద్ధరింపచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మీదుగా జరుగుతున్న జన జాగరణ యాత్ర జూలై 28 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు ములుగు జిల్లాకు చేరుకుంటుంది ఈ కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘంములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, రాష్ట్ర కార్యదర్శి గుల్లగట్టు సంజీవ, PRTU TS జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, వాజేడు మండల అధ్యక్షులు పోరిక స్వరూప్ సింగ్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత సామాజిక కార్యకర్త మీసాల ఫౌండేషన్ అధినేత మీసాల శ్రీనివాసరావు శుక్రవారం హైదరాబాద్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీలో చేరారు.అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మీసాల శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మీసాల శ్రీనివాస్ తమకు 20 సంవత్సరాల అనుబంధం కలదని అదే విధంగా మీసాల ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతోషకరమనిఅన్నారు.అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు చేరువై జనసేన సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ... జనసేన సిద్ధాంతాలు ప్రజా సేవకు పార్టీ కట్టుబాటు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## బద్దం రామచంద్ర రెడ్డికి ఘన సన్మానం



**ఆదిలాబాద్, విశాలభారతి:** ఆదిలాబాద్ జిల్లా ఉపసర్పంచ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బద్దం రామచంద్ర రెడ్డిని ఆడేగామ కే గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆడేగామ గ్రామ సర్పంచ్ రేసు అనసూయ పోతరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వార్డ్ సభ్యులు కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన అడేగామా కే గ్రామ సర్పంచ్ రేసు అనసూయ పోతరెడ్డి మాట్లాడుతూ, ఉపసర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బద్దం రామచంద్ర రెడ్డి నాయకత్వంలో జిల్లాలోని ఉపసర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.బద్దం రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న సహచర ఉపసర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అందించిన ఈ సన్మానం మరింత బాధ్యతను పెంచిందని, అందరి సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని బద్దం రామచంద్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ తార్చంద్ , డిగ్నూర్ ఉపసర్పంచ్ గంగాధర్, మరియు ఆదర్శనగర్ కాలనీవాసులు సన్మానం చేశారు.

## చేపల మార్కెట్‌కు ఘనంగా శంకుస్థాపన

**రెండున్నర ఏళ్లలో వేల కోట్ల అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**విశాలభారతి ఇబ్రహీంపట్నం :** ముదిరాజుల అభివృద్ధి కోసం మంత్రి, ఎమ్మెల్యే పదవికే కాదు ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం కోహెడ లో ఎగుమతి ఆధారిత చేపల మార్కెట్ ను రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, చేపల మార్కెట్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు దూస వెంకటేష్, ఫిషరీస్ అడిషనల్ డైరెక్టర్ మురళి కృష్ణ, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన ప్రారంభించి మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ముదిరాజుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్నామని అన్నారు. మత్స్యకారుల సమగ్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అత్యధిక జనాభా ఉన్న మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందన్న ఆయన పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ముదిరాజుల సంక్షేమం కోసం పాటుపడుతానని చెప్పారు. సముద్రతీర ప్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా అంతర్గత రాష్ట్రంలో ఇటువంటి ఆధునిక ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కావడం తెలంగాణకు గర్వకారణంగా పేర్కొన్నారు.మత్స్యకారుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: ఎమ్మెల్యే మల్ రెడ్డి. పదేళ్ల భారాస హయాంలో చేపపిల్లలను చూపించి, చెరువుల్లో మట్టిని అమ్ముకున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్న వారు భూములన్నీ కబ్జా చేస్తే, కాంగ్రెస్ హయాంలో 200కోట్ల విలువైన కోహెడలోని భూమిని మత్స్యకారుల అభివృద్ధి కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇదే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన వారు మత్స్యకారుల కోసం ఇలాంటి మార్కెట్ ను ఎందుకు కట్టించలేదో అడగాలని ప్రశ్నించారు. విలువైన భూమిని కేటాయించినందున మరో యాభై కోట్ల ప్రాజెక్టును ఇక్కడకి తీసుకురావాలని మంత్రి శ్రీహరిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరగా, పూర్తయ్యే వరకు మరో ప్రాజెక్టు తెచ్చే బాధ్యత తనదని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

## అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలు





**నగర మేయర్ కూరగాయల ఉమారాణి**



**నిజామాబాద్, విశాలభారతి:** అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జ్యువెలర్ జోయాలుక్కాస్ షో రూమ్ లో అందుబాటులో ఉంచడం ఆనందంగా ఉందని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. శుక్రవారం నగరంలోని జోయాలుక్కాస్ షో రూమ్ ఏర్పాటు చేసిన బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఈ నెల 10 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు నిజామాబాద్ షోరూమ్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో వినియోగదారులను మంత్రముగ్ధులను చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.ఈ ప్రత్యేక ప్రదర్శన వజ్రాభరణాలలో కళాత్మకత,సొగసు, నవీనత యొక్క అసాధారణ వేడుకను వాగ్దానం చేస్తుందని, అద్భుతమైన వధువుల ఆభరణాల నుండి రోజువారీ ధరించడానికి చక్కటి సమకాలీన డిజైన్‌ల వరకు విభిన్నమైన శ్రేణిని కలిగి ఉన్న ఈ ప్రదర్శన,నిలిచే హస్తకళను ఆధునిక అభిరుచులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు.. ఇవి అసాధారణమైన వివరాలను డిజైన్ శ్రేష్ఠతను ప్రతిబింబిస్తుంది,షో సమయంలో పరిమిత కాలం వరకు మాత్రమే లభిస్తాయన్నారు. తెలంగాణ జోన్ రీజినల్ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ...బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతను సొగసు,వ్యక్తిత్వాన్ని ప్రతిధ్వనించే ఆభరణాలను సృష్టించాలనే అభిరుచిని చాటుతుంది. తెలంగాణా ఎల్లప్పుడూ ప్రత్యేకమైనది, వినియోగదారులకు ఈ ప్రత్యేకమైన సేకరణను అందించడం ఆనందంగా ఉంది, వారికి వజ్రాలను వాటి అత్యంత అద్భుతమైన రూపంలో అనుభవించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు.ఈ ప్రదర్శన యొక్క ఆకర్షణకు తోడు,షో వ్యవధిలో లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఉచిత గోల్డ్ కాయిన్ అందిస్తుందని ఇది వేడుకను మరింత లాభదాయకంగా చేస్తుందన్నారు.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో జూలై 26 తేదీ వరకు జోయాలుక్కాస్ నిజామాబాద్ షోరూమ్‌లో ప్రత్యేకంగా జరుగుతుందన్నారు . నగల ప్రియులు,పోషకులు ఆకర్షణీయమైన వజ్రాల ప్రపంచంలో మునిగిపోవడానికి ఆహ్వానించబడతరని ఇక్కడ ప్రతి నగ లగ్జరీ,భావోద్వేగం శాశ్వత సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ సుజాత,టి రాజరాజేశ్వరి,డాక్టర్ కాలె ఐశ్వర్య, గజవాడ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ మేయర్



**బోడుప్పల్ విశాలభారతి:** బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మెట్రో జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, చెంగిచెర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొని పోగుల నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## యాచారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాల బంధును నిర్వహించారు. ఈ బందులో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎరుపుల తరంగ్, ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, మహిళా విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.ప్రభుత్వ విద్యను పరిరక్షించడం, విద్యార్థుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. బంద్ ప్రధాన డిమాండ్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలి. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. మహిళా విద్యార్థుల భద్రత కోసం ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ ,రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై బంద్‌కు విశేష స్పందన

**పాల్గొన్న విద్యాసంస్థలకు ఏఐఎస్ఎఫ్ అభినందనలు**

**శేరిలింగంపల్లి,విశాల భారతి:** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌కు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి స్పందన లభించిందని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు టి. నితీష్ ధర్మ తేజ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలుపుతూ సహకరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.విద్య హక్కు పరిరక్షణ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించడం, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలనే డిమాండ్లతో ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు. బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలపడం ఉద్యమానికి మరింత బలం చేకూర్చిందన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో బంద్‌ను విజయవంతం చేసిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలకు ఏఐఎస్ఎఫ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి పి.అనురాధ రెడ్డి.**



**మొయినాబాద్ జూలై 10(విశాలభారతి):** మండలంలోని రైతులందరూ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే నమోదు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. మండలంలో మొత్తం 22,254 మంది రైతుల నమోదు లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 8,734 మంది రైతులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇంకా 13,520 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు 39.25 శాతం నమోదు పూర్తయిందన్నారు. గురువారం ముర్తుజగూడ, శ్రీరామ్‌నగర్ గ్రామాల్లో కూడా రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ లేదా భూ రికార్డులు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రత్యేక డిజిటల్ గుర్తింపు లభించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలు, పీఎంకిసాన్, పంటల బీమా, సబ్సిడీలు తదితర ప్రయోజనాలను సులభంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. ఎరువుల బుకింగ్‌కు కూడా రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు.ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ), మీసేవ లేదా సీఎస్‌సీ కేంద్రాలను సంప్రదించి వెంటనే రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని పి. అనురాధ కోరారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి




**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, నూతన అయ్యప్ప ఆలయ పూజ మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రజలందరికీ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభకుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య,సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్, మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, బి ఎన్ జ్ఞానేశ్వర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఇందిరా, వార్డు సభ్యులు మణెమ్మ, మాధవి, బాలమణి, జంగయ్య,ఆలయ ట్రస్ట్ చైర్మన్ కావలి శ్రీనివాస్, అధ్యక్షులు మాసయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మొర్రి ఐలయ్య,గ్రామ పార్టీ నాయకులు నూతనగంటి శేఖర్,పున్నం రాము, జానీ, సిహెచ్ జంగయ్య, నూకం నాగేష్ వెంకటేష్, పోలమోని శ్రీకాంత్, కొత్తపల్లి సాయి, రావుల సాయి,బాహుబలి శివ గ్రామ పెద్దలు , యువకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సమస్యలపై ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ బంద్‌కు విద్యార్థులు, యువజనులు మద్దతు తెలపడంతో పలు విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, జాజాల తనిష్క్ కుమార్, సంజయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి కారణంగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని విమర్శించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సరైన స్థాయిలో లేకపోవడంతో చదువులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ పూర్తి చేయడంలో ఆలస్యం జరుగుతోందని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా సంఘాల ద్వారా సమర్థంగా నిర్వహించి, ప్రభుత్వ కళాశాలల్లో కూడా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌశిక్, అభినవ్, విష్ణు, సమంత్, రేవన్, వినయ్, పౌల్, రాఘవ, వంశీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడకు అంతర్జాతీయ మార్కెట్ హబ్ హోదా





- **రూ.47.03 కోట్లతో దేశంలోనే తొలి అంతర్గత ఎగుమతి ఆధారిత ఆధునిక చేపల మార్కెట్‌కు శంకుస్థాపన**
- **ఐదు వేల మందికి ఉపాధి – రెండు వేల మంది వ్యాపారులకు వ్యాపార అవకాశాలు**
- **మత్స్యరంగ చరిత్రలో తెలంగాణకు సువర్ణ అధ్యాయం – మంత్రి వాకిటి శ్రీహరి**
- **మరో రూ.50 కోట్ల ప్రాజెక్టు తీసుకొస్తాం – ఎమ్మెల్యే మల్‌రెడ్డి విజ్ఞప్తికి మంత్రి సానుకూల హామీ**
- **ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కటకటాలే – ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక**

**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** రంగారెడ్డి జిల్లా కోహెడ ప్రాంతం త్వరలోనే దేశవ్యాప్తంగా మత్స్య వ్యాపారానికి కేంద్రబిందువుగా, అంతర్జాతీయ స్థాయి ఎగుమతి హబ్‌గా రూపుదిద్దుకోనుంది. రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత ఇంటిగ్రేటెడ్ హోల్‌సేల్ చేపల మార్కెట్కు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సేవలు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్, అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, వేలాది మంది మత్స్యకారులు పాల్గొన్నారు. జాతీయ మత్స్య రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి వాకిటి శ్రీహరి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ముదిరాజ్, బెస్త సోదరుల సంక్షేమం కోసం అవసరమైతే మంత్రి పదవికే కాదు... ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ముదిరాజుల అభివృద్ధి కోసం వెనకడుగు వేయబోనని ప్రకటించారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వృత్తిదారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మంత్రి మాట్లాడుతూ.. కోహెడలో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ మత్స్యరంగ చరిత్రలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. సముద్రతీర ప్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా అంతర్గత రాష్ట్రంలో అత్యాధునిక మంచినీటి చేపల ఎగుమతి కేంద్రం ఏర్పాటు కావడం తెలంగాణకు గర్వకారణమన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ ప్రాజెక్టు అమలవుతోందని వివరించారు. తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్న మంత్రి, రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను విస్తరించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ మార్కెట్‌లో అత్యాధునిక శీతల గిడ్డంగులు, చేపల శుద్ధి యూనిట్లు, ప్యాకేజింగ్ కేంద్రాలు, నాణ్యత పరీక్షా సదుపాయాలు, శిక్షణా కేంద్రం, కస్టమ్స్ క్లియరెన్స్ సౌకర్యాలు, భారీ హోల్‌సేల్ మార్కెట్, రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మార్కెట్ ద్వారా సుమారు రెండు వేల మంది వ్యాపారులు వ్యాపారం నిర్వహించే అవకాశం లభించనుండగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కోహెడ ప్రాంతం అంతర్జాతీయ స్థాయి చేపల ఎగుమతుల కేంద్రంగా ఎదగనుందని పేర్కొన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ మత్స్య రైతుల దినోత్సవం రోజున ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం మత్స్యకారులకు గొప్ప కానుక అని అన్నారు. బ్లూ రివల్యూషన్ లక్ష్యాలను సాకారం చేస్తూ మత్స్యకారులకు ఆధునిక మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలు, ఎగుమతి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు, మత్స్యకారులు, కార్మికులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కోహెడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్ తెలంగాణ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విజయవాడ జాతీయ రహదారి, నాగార్జునసాగర్ రహదారి, ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటంతో ఈ ప్రాంతం వ్యాపారపరంగా అత్యంత అనుకూలంగా మారుతుందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ ఏర్పాటుతో ముదిరాజ్, బెస్త వర్గాలతో పాటు వేలాది మత్స్యకార కుటుంబాలకు విస్తృత ఉపాధి, మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు 13 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే రూ.47 కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణం ప్రారంభమవుతుండగా, మరో రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసి మొత్తం రూ.100 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరినట్లు చెప్పారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మార్కెట్ పూర్తయ్యేలోపు మరో ప్రాజెక్టు కూడా తీసుకువచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పదేళ్లపాటు చేపపిల్లల పేరుతో ప్రజలను మోసం చేసి చెరువుల్లో మట్టిని అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కోహెడలో సుమారు రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని మత్స్యకారుల అభివృద్ధి కోసం కేటాయించడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ఇలాంటి భారీ ప్రాజెక్టులు గత ప్రభుత్వాలు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. అదే వేదికపై ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎమ్మెల్యే తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ భూములు ప్రభుత్వానికే లేదా పేదలకు చెందాలని, కబ్జా చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో జరిగిన భూ ఆక్రమణలను పూర్తిగా వెలికితీసి, ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా అక్రమార్కుల వద్ద ఉండనివ్వబోమని హెచ్చరించారు. గూడులేని పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కబ్జాదారులపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కోహెడలో నిర్మించనున్న ఈ అత్యాధునిక ఎగుమతి ఆధారిత చేపల మార్కెట్ పూర్తయితే తెలంగాణ మత్స్యరంగానికి కొత్త ఊపిరి లభించడంతో పాటు, కోహెడ ప్రాంతం దేశంలోనే ప్రముఖ చేపల వ్యాపార, ఎగుమతి కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ వైస్ చైర్మన్ సిద్దంకి కృష్ణ రెడ్డి, పెద్ద అంబర్పేట్ డివిజన్ అధ్యక్షులు పండుగల రాజు,మాజీ కౌన్సిలర్ పసుల రాజేందర్ ముదిరాజ్, జొర్కా శ్రీరాములు,మంచాల మండల మత్స్యకారుల అధ్యక్షులు తలారి సతీష్ చంద్ర ముదిరాజ్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు కోశికె ఐలయ్య,యువజన కాంగ్రెస్ నాయకుడు నాగార్జున, రామకృష్ణ, ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఓటర్లకు కీలక సూచనలు
## ఈఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఓటర్లందరూ ఈ నెల 24వ తేదీలోగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి సమర్పించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి ఫారాలను ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహించిన సమీక్షా సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించినట్లు తెలిపారు. జూలై 24లోగా అందిన ఫారాలన్నింటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సకాలంలో ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు జూలై 31న విడుదల చేసే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండవని ఆయన హెచ్చరించారు. ఆలస్యంగా ఫారాలు ఇవ్వాలనుకుంటే ఆగస్టులో ఫారం6తో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, అటువంటి పేర్లు అక్టోబర్‌లో విడుదలయ్యే తుది ఓటరు జాబితాలో చేర్చబడతాయని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఒక ఈఆర్ఓ, ఏడుగురు ఏఈఆర్ఓలు, 55 మంది సూపర్వైజర్లు, 547 మంది బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ మరియు సేకరణ పనిలో నిమగ్నమై ఉన్నారని వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ఓటర్లలో చైతన్యం కల్పించి, సమయానికి ఫారాలు సమర్పించేలా సహకరించాలని కోరారు.




**సంప్రదించవలసిన అధికారులు (ఏఈఆర్ఓలు):**
ఎన్. శ్రీనివాస్ రెడ్డి (గండిపేట్ తహసీల్దార్) - 7995086358
జి. లక్ష్మారెడ్డి (డిప్యూటీ కమిషనర్, నార్సింగి) - 9121529597
బి. సురేందర్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్, రాజేంద్రనగర్) - 8712499189
బొమ్మ రాములు (తహసీల్దార్, రాజేంద్రనగర్) - 9849904231
మల్లయ్య (డిప్యూటీ కమిషనర్, అత్తాపూర్) - 6309529286
సుమన్ రావు (డిప్యూటీ కమిషనర్, శంషాబాద్) - 7337336191
అమర్ లింగం గౌడ్ (తహసీల్దార్, శంషాబాద్) - 9849904287

## మత్తు నుండి రాష్ట్రాన్ని కాపాడండి

**రాష్ట్ర ప్రభుత్వనికి పోలీస్ శాఖకు బహుజన్ సమాజ్ పార్టీ బంగరిగళ్ళ మహేందర్ విన్నపం**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు పేరేదైనా అవి ప్రాణాంతకమైనవని బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బంగరి గల్ల మహేందర్ అన్నారు. నేడు చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా అన్ని వర్గాలను ప్రభావితం చేస్తూ సమాజాన్ని కలుషితం చేస్తున్నాయి. పట్టణాల నుంచి పల్లెల దాకా ఎక్కడపడితే అక్కడ మత్తు పదార్థాలు విరివిరిగా లభిస్తున్నాయని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. విదేశాల నుంచి, బయట రాష్ట్రాల నుంచి లేదా మన రాష్ట్రంలోనే గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని పెంచడాన్ని తక్షణమే కట్టడి చేయాలి. డ్రగ్స్ ను ప్రేరేపించేవారు, డ్రగ్స్ ను వినియోగించేవారితో సమాజం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. చాప కింద నీరులా విస్తరిస్తున్న డ్రగ్స్ కల్చర్ ను తక్షణమే నివారించేలా చర్యలు తీసుకోవాలని,ఎన్నో కలలు ఆశలు ఆశయాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మాదకద్రవ్యాలకు గురికాకుండా ప్రభుత్వం మరీ ముఖ్యంగా పోలీసు శాఖవారు ప్రతి స్కూలు కాలేజీ యూనివర్సిటీ సాఫ్ట్ వేర్ కంపెనీలు ఖార్ధానాల్లో విద్యార్థులకు యువతకు ప్రజలకు అవగాహన కల్పించాలని డ్రగ్స్ వినియోగిస్తే ఎలాంటి శిక్షలుంటాయో తెలియజేసి, గంజాయి వంటి మత్తు పదార్థాలను సరఫరా చేసేవారు ఎంతటివారినైనా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని అమాయకమైన చదువుకునే యువతను డబ్బు ఆశా చూపి గంజాయి సరఫరా చేయిస్తూ అసలైన నేరస్తులు తప్పించుకోని అమాయకమైన చదువుకునే యువతను కేసులలో ఇరికించి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు కావున గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలను కట్టడి చేయాలని బంగరి గళ్ళ మహేందర్ విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి



**సికింద్రాబాద్, విశాలభారతి :** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి సంస్థ, రైల్వే పోస్టల్, బిఎస్ఎన్ఎల్, హెచ్ఎంటి, బీడీఎల్ అనేక ప్రభుత్వ సమస్యలు ప్రైవేట్ సంస్థలు కార్మిక నాయకులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణకు ఊపిరి పోయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాములు నాయక్, కోదండరాం, తెలంగాణ వారు చేసిన ఉద్యమానికి తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇచ్చి వాళ్లకు నెలకు 25 వేల రూపాయలు రెండు వందల 50 గజాలు ఇంటి స్థలాన్ని కేటాయిస్తాను ఆరోజు ఎలక్షన్ మేని ఫెస్టివల్ పెట్టడం జరిగింది అదే విధంగా ఈరోజు తెలంగాణ ఉద్యమంలో కమిటీ ప్రకటించి కమిటీ సభ్యులకు బాధ్యతలు స్వీకరించి ఈరోజు సమావేశంలో ప్రతి ఒక్క ఉద్యమకారుని తో మాట్లాడించి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## క్రైస్తవ నిరుద్యోగులకు ప్రభుత్వం అండ

- **మూడు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం**
- **క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** రాష్ట్రంలోని నిరుద్యోగ క్రైస్తవ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మూడు ఆర్థిక సహాయ పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని తెలంగాణ క్రిస్టియన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవతో అమలవుతున్న ఈ పథకాల ద్వారా అర్హులైన నిరుద్యోగులకు ఆర్థిక చేయూత అందించనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ మూడు పథకాల కింద అర్హులైన క్రైస్తవ మైనార్టీ నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ క్రిస్టియన్ కార్పొరేషన్ అసెంబ్లీ కోఆర్డినేటర్ చెరుకూరి రాజు కోరారు.ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లు, చిన్న వ్యాపార యూనిట్ల కోసం 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. అలాగే ఈబైక్, ఈస్కూటీ, మోటార్ బైక్ యూనిట్ల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల క్రైస్తవ మైనార్టీ నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ విభాగంలో రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు.దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలకు మించరాదని పేర్కొన్నారు. జూలై 3 నుంచి 18వ తేదీ వరకు ఓబీఎంఎంఎస్ (ఓబి ఎంఎంఎస్) పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ క్రిస్టియన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని లేదా 04023391067 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని చెరుకూరి రాజు సూచించారు. అర్హులైన క్రైస్తవ మైనార్టీ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వడ్డేపల్లి నర్సింగ్‌రావు ఆశయాలను కొనసాగిద్దాం




**కూకట్‌పల్లి,విశాల భారతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ వడ్డేపల్లి నర్సింగ్‌రావు జయంతి సందర్భంగా కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని నర్సింగ్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. నర్సింగ్‌రావు ప్రజాసేవను జీవిత లక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేశారని అన్నారు. పదవులను ప్రజాసేవకు సాధనంగా మలుచుకుని నిరాడంబర జీవనం, నిబద్ధత, నిజాయితీతో ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# దారి మళ్లిన ఇసుక ట్రాక్టర్లు

- గోదావరి వరదల సేఫ్టీ కోసం ఇసుక తోలకాలకు అనుమతి
- ఇసుక ను 8 ట్రాక్టర్ల తో 80 ట్రిప్పులు వేయాల్సి ఉంది
- 20 ట్రాక్టర్ల తో లెక్కలేని ట్రిప్పులతో ఇసుక దారి మళ్ళింది
- ప్రశ్నించిన పత్రిక మిత్రులపై దురుసుగా ప్రవర్తన
- ప్రకృతి వనరులైన ఇసుకను మింగేస్తున్న ఇసుక మాఫియా
- ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిసే జరుగుతుందని ఆరోపణ
- లైసెన్సు లేని డ్రైవర్లతోఇసుక తోలకాలు
- ఎవరికి వాళ్లు ఇసుకతోడే క్రమంలో అధిక స్పీడుతో ట్రాక్టర్లు నడుపుతున్న వైనం
- ఇసుక అక్రమ తోలకాలలో భద్రాచలం అగ్ర భాగం
- అందరికీ తెలిసే జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా
- ఈ అక్రమాల ముఠాను అరికట్టేది ఎవరు
- హేళనగా మాట్లాడుతున్న ఇసుక బకాసురులు
- కంచే చేను మేయడం వలన అక్రమార్కులకు వస్తున్న కొమ్ములు



**భద్రాచలం, విశాల భారతి;**

భద్రాచలం పట్టణంలో గోదావరి వలన భద్రాచలం ముంపుకు గురి కాకూడదని లీకులను నివారించేందుకు ఇసుక మూటలు చేసి లీకులను నిరోధించేందుకు అధికారులు 8 ట్రాక్టర్లకు 80 ట్రిప్పులు అనుమతి ఇచ్చి డంపింగ్ చేయమని ట్రాక్టర్ ముందు ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తూ అనుమతులు ఇచ్చారు ఇప్పటివరకు బాగానే ఉంది కానీ అసలు సీను ఫీల్డ్ లోకి వెళ్లేక మొదలైంది. ఒక ట్రిప్పు చెప్పిన కాడ వేసి కొన్ని ట్రిప్పులు కాలనీ నలుమూలల ఒక జాతర మాదిరిగా ట్రాక్టర్లు వారికి ఇష్టం వచ్చిన దగ్గర ఇసుక పోసి సొమ్ము చేసుకున్నారు. సంబంధిత అధికారులను ఎన్ని ట్రాక్టర్లు పర్మిషన్ ఇచ్చారు అని అడగగా ఎనిమిదింటికి పర్మిషన్ ఇచ్చామని 80 ట్రక్కులు పోయమని ఫ్లెక్సీలు కూడా ట్రాక్టర్ ముందు ఏర్పాటు చేశామని సమాధానం ఇచ్చారు. కానీ అలా జరగలేదు సుమారు 20 ట్రాక్టర్లు ఫీల్డ్ మీద తిరిగి నచ్చిన చోట ఇసుకను పోసుకున్నారు. అక్రమంగా ఇసుక తోలకం సరైనది




కాదని విలేకరులు ప్రశ్నించగా కొందరు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. మరికొందరు అందరికీ తెలుసు మీరేం చేస్తారో చేసుకో పోండి అంటూ సమాధానం ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు అధికారులు భద్రాచలంలో ఉండి కూడా ఇంత దారుణంగా ఎవరికి వాళ్లు ఇష్టానుసారంగా కుక్కలు చింపిన ఇతరుల గోదావరి ఇసుకను పంచుకొని ఎవరికి వచ్చిన రీతిలో వాళ్లు ఎక్కడబడితే అక్కడ ఇసుకను పోసిన నేపథ్యం సామాన్య ప్రజలకు నివ్వెర పోయేలా చేస్తుంది. ప్రకృతి వనరులను కూడా కాపాడే అధికారి ప్రజాప్రతి లేకపోవడం భద్రాచలంలో అసలు ఏం జరుగుతుందో తెలవని పరిస్థితి కనిపిస్తుంది. ఎవరి వాటా వారికి అందిందా అనే అనుమానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసలు ట్రాక్టర్ల డ్రైవర్లకు లైసెన్సీ లేదని చెప్తున్నారు. మైనర్ పిల్లలు కూడా ట్రాక్టర్ను అధిక స్పీడుతో తోలటం భద్రాచలం పట్టణంలో అధికారులు ఉన్నారా లేరా అనే అనుమానం కలుగుతుంది. ఫ్లెక్సీలు కట్టి కూడా అసలు పోయాల్సిన కాడ పోయకుండా ఫ్లెక్సీలు కట్టిన ట్రాక్టర్ కూడా పోయాల్సిన చోట పోయకుండా వేరేచోట పోస్తున్న ఏ ఒక్క అధికారి ఇటు పక్కకు కూడా రాకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి. భద్రాచలం మొత్తం అధికారులు నిర్మానుషంగా ఉన్నట్లుగా కనిపించింది. చిన్న పొరపాటుకే భారీ సంఖ్యలో వచ్చి హడావుడి చేసే అధికారులు నెమ్మకు నీరెత్తినట్లుగా గమ్మున ఉన్నారంటే ఏంటో సామాన్యుడికి అంతు పట్టని పరిస్థితి కనిపిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే ఉండి కూడా అక్రమ ఇసుక దందాను అరికట్ట లేకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం పరుస్తున్నారు. ప్రకృతి వనరులు అయిన ఇసుక ఇది ప్రజల ఆస్తి ప్రభుత్వ అధికారులు కాపాడాలి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలి కానీ ఎవరికి వారి యమునా తీరులా తయారైంది. ఇది ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా ఈ ప్రాంతంలో పిసా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఇసుక రీచ్ లను గిరిజనుల సొసైటీల ద్వారా అమ్మకాలు జరగాలి అలా జరగక పోవటం వలన అక్రమ దారులకు ఇసుక మంచి వ్యాపార సముదాయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పీసా చట్టాన్ని గౌరవిస్తూ గిరిజన సొసైటీలను ఏర్పాటు చేసి తద్వారా ఇసుక అమ్మకాలను చేపట్టాలి సామాన్యుడికి ఇసుక అందుబాటులో కి తేవాలి. ప్రభుత్వానికి ఆదాయంతో పాటు గిరిజనులకు కూడా ఆదాయం లభిస్తుంది అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో భద్రాచలం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలీ. ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

## అరంఘర్‌లో దృష్టి మళ్లించి గొలుసు దొంగతనం

**ఒకరు అరెస్ట్, ముగ్గురు పరారీలో**



**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరంఘర్ బస్ స్టాండ్ వద్ద జరిగిన దృష్టి మళ్లింపు గొలుసు దొంగతనం కేసులో ఒక హాబిచువల్ నేరస్తుడిని అరెస్ట్ చేసి, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్ట్ అయిన నిందితుడు హతకడే విశాల్ (25), మల్లేపల్లి నివాసి. అతని సహచరులు రవి, జహంగీర్, శ్యామ్ సుందర్ పరారీలో ఉన్నారు. వీరు నలుగురు కలిసి ప్రయాణికుల దృష్టిని మళ్లించి గొలుసులు దొంగిలించే అలవాటు నేరస్తులుగా పోలీసులు తెలిపారు. సంఘటన రోజున బాధితుడు బస్సు నుంచి దిగేందుకు ఫుట్ బోర్డ్ వద్ద నిలబడగా, నిందితులు చుట్టుముట్టి, ఇద్దరు అడ్డగించి, మరి ఇద్దరు తోసివేయడంతో అతని దృష్టి మరల్చి, మెడలో ఉన్న బంగారు గొలుసును చాకచక్యంగా అపహరించారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడు విశాల్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి వివిధ కేసులకు సంబంధించిన మొత్తం నాలుగు బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి బరువు వరుసగా సుమారు 9.5 గ్రాములు, 5 గ్రాములు, 4.8 గ్రాములు, 10.4 గ్రాములు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులపై భారత న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318(4), 305(a), 111 కింద కేసు నమోదు చేశారు. మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ అరెస్ట్ డీసీపీ రాజేంద్రనగర్ జోన్ ఎస్. శ్రీనివాస్, ఏసీపీ రాజేంద్రనగర్ డివిజన్ టి. శ్రీనివాస్ పర్యవేక్షణలో, అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ కె. నాగేశ్వరరావు, డీఐ రాజు నాయక్ మరియు వారి బృందం చేపట్టారు. పోలీసుల మంచి పనిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

- ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచన
- హయత్‌నగర్ వార్డు కార్యాలయం సహా పలు కేంద్రాల సందర్శన
- ఓటరు జాబితా పారదర్శకతకు ఎస్ఐఆర్ కీలకమని వ్యాఖ్య
- ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు చొరవ చూపాలని సూచన



**హయత్‌నగర్, విశాల భారతి :** భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బూత్ ఏజెంట్లతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ వార్డు కార్యాలయం, రంగనాయకుల గుట్ట, ఆటో సాయినగర్ కమిటీ హాల్‌తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించి, ఓటర్ల నమోదు ప్రక్రియ, పత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.అనంతరం కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించడం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందుతుందని తెలిపారు. కార్యక్రమం అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అవసరమైన పత్రాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తన వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా భారతీయ జనతా పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, నాయకులు ఎర్ర శ్రీకాంత్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం


- ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రశాంతంగా బంద్ నిర్వహణ
- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్
- ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శివ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థుల మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, కార్యదర్శి శేషు, నాయకులు హరీష్, పాషా, శశి, భార్గవి, ఎఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్, సత్యం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్‌పల్లిలో ఘనంగా స్వామివార్ల తృతీయ వార్షికోత్సవం

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్:విశాల భారతి :** రాజేంద్రనగర్ డివిజన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి (పిల్లర్ నెం. 175 బస్‌స్టాప్ సమీపంలో) గల శ్రీ సాయిబాబా మందిరంలో శ్రీ గణపతి స్వామి, శ్రీ సాయినాథ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై నిర్వాహకులతో మాట్లాడి అభినందనలు తెలిపారు. అలాగే ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉప్పర్‌పల్లికి చెందిన శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనలు, హారతులు, ప్రత్యేక పూజలతో ప్రాంతం మొత్తం భక్తిరసంతో నిండిపోయింది.

## ఢీకొట్టి పరారైన గుర్తుతెలియని వాహనం.. వ్యక్తి మృతి

- ఎన్‌హెచ్–65పై గండి మైసమ్మ ఆలయం సమీపంలో ప్రమాదం
- ఓస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-65పై గండి మైసమ్మ ఆలయం ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. జూలై 7న తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సుమారు 50-55 ఏళ్ల వయస్సు గల వ్యక్తి తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిఉండగా పోలీసులు గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా ఓస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై గుర్తుతెలియని వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు.

## కోహెడలో మంత్రి శ్రీహరి సభలో నిరసన.. ఉద్రిక్తత

- చేప–రొయ్య పిల్లల కొనుగోలుకు నిధులు జమ చేయాలని మత్స్య కార్మికుల డిమాండ్
- వేదికవైపు దూసుకెళ్లిన సంఘం నాయకులు.. అప్రమత్తమైన పోలీసులు
- ఆందోళనకారుల అరెస్ట్.. పోలీస్ స్టేషన్‌కు తరలింపు




**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.48 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత హోల్ సేల్ చేపల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సేవలు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్న సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.తెలంగాణ మత్స్యకారుల -మత్స్య కార్మికుల సంఘం నాయకులు చేప-రొయ్య పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను వెంటనే మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసిన ఆందోళనకారులు మంత్రి ప్రసంగం జరుగుతున్న వేదిక వైపు ఒక్కసారిగా దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితిని ముందుగానే గుర్తించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై వారిని అడ్డుకున్నారు. నిరసన కొనసాగించడంతో పలువురు మత్స్య కార్మిక సంఘం నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో కార్యక్రమం ప్రాంగణంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముగిసింది. నిరసనకారులు మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవనాధారమైన చేప, రొయ్య పిల్లల కొనుగోలుకు ప్రభుత్వం వెంటనే మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో నిధులు విడుదల చేయాలని, మత్స్యకారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముత్యాల వెంకటరెడ్డి నియామకం

- పలువురు కాంగ్రెస్ నాయకులు వారికి ఘన సన్మానం



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామానికి చెందిన ముత్యాల వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని పురస్కరించుకొని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో ముత్యాల వెంకటరెడ్డిని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ముత్యాల వెంకటరెడ్డి చేసిన కృషిని అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తదనంతరం నూతన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల వెంకటరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధిష్టానానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజలలోకి తీసుకొచ్చి ప్రజలను చైతన్యపరిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, నాయకులు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, రాజేందర్ నాయక్, వెంకటరెడ్డి మూడేడ్ల వెంకట్ రెడ్డి, మస్కు ఈశ్వర్, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, యాదయ్య, సంగెం రవి, శ్రీకాంత్ గౌడ్,నల్లవెల్లి సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గేమ్స్‌లో సైబరాబాద్ జయభేరి




- 37 పతకాలతో క్లస్టర్–ఏ జట్టు ఘనత
- విజేతలను సత్కరించిన సీపీ డా. ఎం. రమేష్

**సైబరాబాద్ విశాల భారతి:** రాష్ట్రస్థాయి 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్ -2026లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ క్లస్టర్-ఏ జట్టు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీల్లో సైబరాబాద్ క్రీడాకారులు రికార్డు స్థాయిలో మొత్తం 37 పతకాలను కైవసం చేసుకుని కమిషనరేట్ కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. తీవ్రమైన పోటీ నడుమ సాగిన ఈ క్రీడల్లో క్లస్టర్‌ఏ జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి 9 స్వర్ణ, 8 రజత, 20 కాంస్య పతకాలను తన ఖాతాలో వేసుకుంది.ఈ క్రీడా బరిలో సైబరాబాద్ అథ్లెట్లు బహుముఖ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యోగా, ఆర్మ్ రెజ్లింగ్, వుషు, తైక్వాండో, బాక్సింగ్, కరాటే, జిమ్నాస్టిక్స్, పెన్‌చక్ సిలాట్, పవర్‌లిఫ్టింగ్ మరియు బాడీ బిల్డింగ్ వంటి తదితర విభిన్న క్రీడా విభాగాల్లో అద్భుతంగా రాణించి పతకాల పంట పండించారు. విధుల నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి వారు సాధించిన ఈ విజయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పోలీస్ గేమ్స్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ శుక్రవారం కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.




**విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న సిపి రమేష్,పోలీసు అధికారులు**

ఈ సందర్భంగా ఆయన విజేతలను శాలువాలతో సత్కరించి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, కఠినమైన విధులను నిర్వహిస్తూనే.. క్రమం తప్పకుండా సాధన చేసి ఈ స్థాయి విజయాలు సాధించడం నిజంగా అభినందనీయమని సీపీ కొనియాడారు. ఇదే క్రీడా స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించి, జాతీయ స్థాయిలోనూ సైబరాబాద్ పోలీసుల సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో క్రీడాకారులకు కమిషనరేట్ తరఫున అవసరమైన అన్ని రకాల వసతులు, అధునాతన సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సత్కార కార్యక్రమంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, డీసీపీలు టి. అన్నపూర్ణ, సుధీంద్ర, పుష్ప, సంజీవ్‌లతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మారేళ్లపాడు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**అశ్వాపురం, విశాల భారతి :** మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించాలని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బిజీ కొత్తూరు పంప్ హౌస్ సమీపంలో నిర్మాణం చేపడుతున్న మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పురోగతికి సంబంధించిన పలు అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తెలంగాణలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే మహోన్నత లక్ష్యంతో గోదావరి నదిపై సీతారామ ఎత్తిపోతల పథకం సహా అనేక ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సీతారామ కూడా కేసీఆర్ కలలుగన్న సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత రైతుల భవిష్యత్తుకు మారెళ్ళపాడు ప్రాజెక్టు ఎంతో కీలకమని, ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలు సస్యశ్యామలంగా మారడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయకుండా పనులలో వేగం పెంచి ఈ ఖరీఫ్ కి సాగునీరు అందించాలన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన రేగ**

మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీ సమీపంలో శుక్రవారం పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ వేరని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# మణుగూరులో తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు కవిత పర్యటన

- రెండో విడత "బాయిబాట" రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పికె ఓ.సి 2 సందర్శన
- ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడిన కవిత, అడ్డుకున్న పోలీసులు
- వాగ్వివాదం అనంతరం కవితను అనుమతించిన సింగరేణి అధికారులు




**మణుగూరు, విశాల భారతి :**

మణుగూరులో శుక్రవారం నాడు తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటించారు. ముందుగా ఆమెకు అనుమతులు లేవని పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. దీనితో స్వల్ప తోపులాట జరిగింది సింగరేణి అధికారుల అనుమతి తో కవిత సింగరేణి పికె ఓ.సి 2 ని సందర్శించారు. అనంతరం మొదటి షిఫ్ట్ కార్మికులతో ఆమె ముచ్చటించారు. ఫిట్ సమావేశంలో పాల్గొని మీ హక్కుల సాధన కోసం బి.ఎం.ఎస్ తో కలిసి పోరాటం చేస్తామని,సింగరేణి కార్మికులు దేనికి భయ పడాల్సిన పని లేదని ఆమె హామీ ఇచ్చారు. సింగరేణి ఏరియాలో ఆమె చేపట్టిన బాయిబాట రెండోరోజు కార్యక్రమం మణుగూరు నుండి మొదలుపెట్టారు. సింగరేణి పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై ఘాటుగా స్పందించారు. ఓ.సి డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి అప్పగించాలని లేదంటే మణుగూరు భవిష్యత్తు ప్రశ్నార్థకం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని,అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలి అని డిమాండ్ చేశారు. లేదంటే, ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలు 50 వేల కోట్లు వెంటనే చెల్లించాలి అని సింగరేణి లో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి అంటూ నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలి అన్నారు. అంతే కాకుండా ఈ నెల ఇరవై తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాల పై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తా అని, ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గం లో నిరాహార దీక్ష చేపడతామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సేల్స్ గర్ల్ దుర్మరణం

**గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపంలో విషాదం**



**సైబరాబాద్ విశాల భారతి :** హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఓ యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మల్లం భవాని (23) అనే యువతి గచ్చిబౌలిలోని ఒక హాస్టల్‌లో నివసిస్తూ సేల్స్ గరల్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఆమె అంజయ్యనగర్‌లోని హాస్టల్‌లో ఉంటున్న తన స్నేహితురాలు సుభాషిని (30) తో కలిసి యాక్టివా ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ ఐటీ (ట్రిపుల్ ఐటీ) వైపు నుంచి అంజయ్యనగర్ వైపు బయలుదేరారు.వారి వాహనం గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఒక వాటర్ ట్యాంకర్ వీరి యాక్టివాను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు భవాని కిందపడిపోవడంతో ఆమెకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందింది. ద్విచక్ర వాహనంపై ఉన్న సుభాషినికి సైతం తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన సుభాషినిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. భవాని మృతదేహాన్ని పోస్టుమార్టం పరీక్షల కోసం ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఒకరి నిర్లక్ష్యం కారణంగా యువతి ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## కార్యకర్తలకు అండగా ఉంటా

- రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత
- ధైర్యంగా ఉండాలంటూ కుటుంబ సభ్యులకు భరోసా: చంద్రశేఖర్ ప్రసాద్ పరామర్శ



**శేరిలింగంపల్లి విశాల భారతి:** లింగంపల్లి ఫ్లైఓవర్‌పై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ చారిని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పరామర్శించారు. ప్రస్తుతం అశోక్‌నగర్‌లోని శ్రీ వేద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చారిని ఆయన శుక్రవారం పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ ప్రమాదంలో విష్ణువర్ధన్ చారి కుడి కంటి పైభాగంలో తీవ్ర గాయమై 13 కుట్లు పడినట్లు వైద్యులు వెల్లడించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చంద్రశేఖర్ ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం చికిత్స ఖర్చుల నిమిత్తం రూ. 25 వేల ఆర్థిక సహాయాన్నిఅందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రక్షణ సేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విష్ణువర్ధన్ చారి త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.

## చందా లింగయ్య దొరకి ఘన సన్మానం




**విశాలభారతి :** కరకాగూడెం సామాజిక సేవకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుకు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఆదివాసీ హక్కుల ఉద్యమ నాయకుడు డా. చందా లింగయ్య దొర కి అమెరికాకు చెందిన ప్రతిష్ఠాత్మక యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్సలెన్స్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా, ఈరోజు వారి స్వగృహంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు డా. చందా సంతోష్ కుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మరియు కార్యకర్తలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డా. చందా లింగయ్య దొర గిరిజన, ఆదివాసీ, బహుజన వర్గాల హక్కుల సాధన కోసం అనేక దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతూ ప్రజా జీవితంలో విశిష్ట గుర్తింపు పొందారని తెలిపారు. ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాల విస్తరణ, సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం కూడా రాజ్యాంగ పరిరక్షణ, గిరిజన భూ హక్కులు, సాంస్కృతిక హక్కులు, సామాజిక సమానత్వం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న ఆయనకు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు. డా. చందా లింగయ్య దొర గారి సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఆయనకు లభించిన ఈ అంతర్జాతీయ గౌరవానికి మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నేడు మయూరినగర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**శేరిలింగంపల్లివిశాల భారతి:** నిర్వహణ పనుల కారణంగా శనివారం (11న) మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విడతల వారీగా షట్‌డౌన్ అమలు చేయనున్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు సాయినాథ్ నగర్ ఫీడర్ పరిధిలోని సాయినాథ్ నగర్, ప్రశాంత్ నగర్, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2, సెట్‌విన్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు రామ్ నరేష్ నగర్ ఓ హెచ్ ఫీడర్ పరిధిలోని మిత్రా హిల్స్, ప్రశాంత్ నగర్, ఏఎస్ రాజు నగర్, ఓల్డ్ ఏజ్ హోం ప్రాంతాలకు సరఫరా నిలిచిపోతుంది.అదేవిధంగా ఉదయం 12 నుంచి 12.30 గంటల వరకు మయూరినగర్ ఫీడర్, ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు లక్ష్మీనగర్ ఫీడర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. దీంతో మయూరినగర్, ఎస్‌బీఐ బ్యాంక్ రోడ్, కొరుకొండ స్కూల్, దోవా కాలనీ, లక్ష్మీనగర్, నరేన్ గార్డెన్, నమహా, బుద్ధ అపార్ట్‌మెంట్లు తదితర ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అలాగే మియాపూర్ ఎక్స్‌రోడ్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీలా గార్డెన్స్ ఫీడర్‌లో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు షట్‌డౌన్ ఉండగా, శ్రీలా గార్డెన్స్, నడిగడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్, హైటెన్షన్ లైన్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

## విజయవంతమైన విద్యాసంస్థల బంద్



అశ్వాపురం, విశాల భారతి : విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థులు బందును పాటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్నా విద్యారంగ సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల క్లస్టర్లుగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలన్నారు. తక్షణమే ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.7వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ విద్య కోసం తాను చేస్తానని ప్రతినబూనిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు ఈనపల్లి సిద్ధార్థ, గద్దల వినయ్, ఈనపల్లి గణేష్, పడిదల నిఖిల్, సంజయ్, రాము, పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై స్పష్టమైన వైఖరి తెలియజేయకపోతే ఉద్యమం తప్పదు

**భద్రాచలం , విశాల భారతి;**




మద్యం బెల్ట్ షాపులపై గ్రామపంచాయతీ స్పష్టమైన వైఖరి తెలియజేయకపోతే క్షేత్రస్థాయి ఉద్యమం తప్పదని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ హెచ్చరించింది. విలేకర్ల సమావేశం సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతోందని దాన్ని కట్టడి చేసేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్టు షాపుల నిర్మూలన తీర్మానం చేయడం అభినందనీయమని అన్నారు. తీర్మానం చేసి 24 రోజులవుతున్న బెల్ట్ షాపులు మూతపడలేదని తీర్మానం అమలకు నోచుకోలేదని అన్నారు. స్వప్రయోజనాల కోసం తీర్మానాలు చేసి ఊరుకుంటే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు.

## ఈఎఫ్ ఫారాల డిజిటలైజేషన్‌కు వేగం



- పిఏసీ చైర్మన్, ఏమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈఎఫ్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమీక్ష నిర్వహించారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, ఏఈఆర్వోలు ఓటర్ల నుంచి సేకరించిన ఈఎఫ్ ఫారాలను పరిశీలించి వెంటనే డిజిటలైజ్ చేశారు. ఈ ప్రక్రియను అల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ అధికారులతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, లోపాలు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ ద్వారా ఫారాల పరిశీలన, నమోదు ప్రక్రియ వేగవంతమవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



**మహిళ కడుపులోని నాలుగు కిలోల కణితిని తొలగింపు**

**విశాల భారతి, హుజూరాబాద్:**

హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి జిల్లా అధికారుల ప్రశంసలు అందుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు హుజురాబాద్ ఆసుపత్రి వైద్యులు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల కొమరమ్మ కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు, స్కానింగ్ నిర్వహించగా కడుపులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం శస్త్రచికిత్స నిర్వహించి సుమారు నాలుగు కిలోల భారీ కణితిని తొలగించారు. ప్రస్తుతం కొమరమ్మ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడుపునొప్పి, అసాధారణ వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స సులభంగా జరుగుతుందని తెలిపారు. ఈ అరుదైన శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు వైద్యుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కి అభినందనల వెల్లువ...**

అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని డి సి హెచ్ కృష్ణప్రసాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ జీ రవీందర్ లు అభినందించారు.

## డీఎల్ఎఫ్‌లో ఆక్రమణలపై జీహెచ్ఎంసీ ఉక్కుపాదం

**జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ పర్యవేక్షణలో కూల్చివేతలు**




**శేరిలింగంపల్లి విశాల భారతి:** ప్రజా స్థలాలను ఆక్రమణల నుంచి విముక్తం చేయడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ అధికారులు డీఎల్ఎఫ్ ప్రాంతంలో శుక్రవారం ప్రత్యేక కూల్చివేతల కార్యక్రమాన్ని చేపట్టారు. జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ (ఐఏఎస్) స్వయంగా పర్యవేక్షించిన ఈ డ్రైవ్‌లో రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలు, షెడ్లు, ఇతర అడ్డంకులను జేసీబీల సహాయంతో తొలగించారు. ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లపై ఏర్పడిన ఆక్రమణల కారణంగా పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కూల్చివేతల అనంతరం రోడ్లు, ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఖాళీ కావడంతో ట్రాఫిక్ రాకపోకలు సులభతరమయ్యాయి. పాదచారులకు కూడా సురక్షితంగా నడిచే అవకాశం లభించింది.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ ప్రజా స్థలాలు ప్రతి ఒక్కరికీ చెందినవని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నగరంలో రహదారులు, ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికాకుండా నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ ఆక్రమణలను తొలగించి జీహెచ్ఎంసీ అధికారులకు సహకరించాలని కోరారు. ఆక్రమణలను అరికట్టేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, కూల్చివేతల కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

## ఎన్యుమరేషన్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,విశాల భారతి :** ఈరోజు కిస్మత్‌పూర్ గవర్నమెంట్ స్కూల్‌లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఎన్యుమరేషన్ కార్యక్రమానికి ప్రజలు మంచి స్పందన చూపించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా పంపిణీ చేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలు సక్రమంగా నింపి అందించాలని కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ సూచించారు. ఫారమ్‌లను పూరించడంలో అవగాహన లేని వారికి బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ లు) సహకరించాలని ఆయన తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని తప్పులు లేకుండా ఫారమ్‌లు సమర్పించాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కిస్మత్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ సెంటర్‌ను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే ఈ ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో పేర్కొన్నారు.

## బోనాల నిధులకు 15లోగా దరఖాస్తులు

**ఆలయ కమిటీలకు పీఏసీ చైర్మన్ గాంధీ సూచన**



**శేరిలింగంపల్లి విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం రూ.20 కోట్లను కేటాయించిందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అర్హత కలిగిన అమ్మవారి ఆలయ ధర్మకర్తలు ఈ నెల 15లోగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాలను కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు.దరఖాస్తుతో పాటు ఆలయ కమిటీ లేఖ, బ్యాంకు ఖాతా వివరాలు, అధ్యక్షుడు, కార్యదర్శుల ఆధార్ కార్డుల ప్రతులు, అమ్మవారి ఫొటోలను జతచేయాలని సూచించారు. ప్రతి పత్రంపై ఆలయ కమిటీ ముద్ర తప్పనిసరిగా ఉండాలని గాంధీ తెలిపారు.

## గచ్చిబౌలి అల్‌సబా రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ దాడి

**కంపుకొడుతున్న కిచెన్.. వాష్‌రూమ్ పక్కనే రుమాలి రొట్టెల తయారీ**




గచ్చిబౌలిలోని ఆల్ సభ హోటల్



అపరిశుభ్రమైన కిచెన్ వాతావరణం

**సైబరాబాద్ విశాల భారతి:** బిర్యానీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన నగరంలోని ప్రముఖ హోటళ్లలో దారుణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలిలో ఉన్న 'అల్‌సబా' రెస్టారెంట్‌పై ఆహార భద్రతా అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం, తిండి ప్రియుల ప్రాణాలతో ఆడుకుంటున్న తీరు చూసి అధికారులే షాకయ్యారు. కార్మికులు వాడే అపరిశుభ్రమైన వాష్‌రూమ్‌కు సరిగ్గా పక్కనే ఎలాంటి మూతలు లేకుండా రుమాలి రొట్టెలను తయారు చేస్తుండటం ఇక్కడ కలకలం రేపింది. కిచెన్ లోపల ఈగలు ముసురుతున్న వాతావరణంలో చికెన్‌ను పడేయడమే కాకుండా, ఫ్రీజర్‌లో మాంసాన్ని కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టమొచ్చినట్లు కుక్కేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక పాత్రలు కడిగే వాష్ ఏరియాలో నీరంతా నిల్వ ఉండిపోయి కంపుకొడుతోంది. కనీసం హోటల్లో వాడే నీటి నాణ్యత పరీక్షల నివేదికలు గానీ, అక్కడ వంట చేసే మాస్టర్ల మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు గానీ యాజమాన్యం దగ్గర లేకపోవడం గమనార్హం. నిబంధనలను నిలువునా పాతరేసిన అల్‌సబా హోటల్ యాజమాన్యానికి అధికారులు నోటీసులు జారీ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మణుగూరు పురపాలక సంఘాన్ని అప్‌గ్రేడ్ చేయాలి




**మణుగూరు, విశాల భారతి :** సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా, జిల్లాకే మంచి ఆదాయాన్ని అందించే మణుగూరు పురపాలక సంఘం నేడు అనేక సమస్యలతో సతమతమవుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీని గ్రేడ్ అప్‌గ్రేడ్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉంది. హెల్త్ ఇన్స్పెక్టర్ చాలా కాలంగా లేకపోవడంతో పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యలపై నియంత్రణ లేకుండా పోయింది. వర్షాకాలం మొదలు అవ్వడంతో సమస్యలు మరింతగా పెరిగాయి. దీంతో పురపాలక ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పోస్టులు కూడా ఏళ్లుగా ఖాళీగా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని ఈ లోటును భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని అక్రమ కట్టడాల వల్ల పట్టణంలో రోడ్లు ఇరుకుగా మారాయి. ఫలితంగా 102, 108 అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్లు, పోలీసు వ్యాన్లు అత్యవసర పరిస్థితుల్లో తిరగలేకపోతున్నాయి. ప్రజలు సకాలంలో సహాయం పొందలేకపోతున్నారు. దీన్ని అరికట్టేందుకు తక్షణమే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించి, డ్రైనేజీ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి ప్రజలు వేడుకుంటున్నారు. వర్షాకాలంలో వరదలు ముంచెత్తుతున్న సుందరయ్య నగర్ తో పాటు ఇతర బస్తీలను సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేయాలి. ప్రతి బస్తీలో మున్సిపాలిటీ చెత్త వ్యానులు తిరిగేలా చూడాలి. బస్తీల్లో రోడ్లపై ఆటోలు, వ్యాన్ల పార్కింగ్‌ను నియంత్రించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి అని, మంచి ఆదాయం ఇచ్చే మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పోడు భూముల సమస్యపై 13న చలో ఐటీడీఏ

- యుద్ధ ప్రాతిపదికన కరకట్ట పునర్నిర్మాణ పనులు చేపట్టాలి
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- ఆదివాసి హక్కులను కాలరాస్తున్న పాలకులు.....!
- వి బి జి రామ్ జి తో ఉపాధి కోల్పోతున్న గ్రామీణ పేదలు
- మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబురావు
- సిపిఎం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం




**భద్రాచలం; విశాల భారతి;**

గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టాలు ఇవ్వాలని, పోడుసాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ఈనెల 13వ తేదీన చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబురావు తో కలిసి మచ్చ మాట్లాడారు. ఎన్నోఏళ్లగా గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములపై ఫారెస్ట్ అధికారులు అనేక రకాల నిర్బంధాలను సృష్టిస్తున్నారని అన్నారు. గిరిజనులు వేసుకున్న పంటలను పీకేసి ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టడం దుర్మార్గమని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పోడు భూములు పట్టాలు ఇవ్వాలని మచ్చ డిమాండ్ చేశారు. పోడు సమస్యలపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13న చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మచ్చ పాత్రికేయుల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ చలో ఐటిడిఏ కి జిల్లా వ్యాప్తంగా పోడుసాగుదారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు.

**యుద్ధ ప్రాతిపదికన కరకట్ట పునర్నిర్మాణ పనులు చేపట్టాలి**

పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి ముప్పు తప్పదని ఇంజనీరింగ్ నిపుణులు స్పష్టం చేసిన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన భద్రాచలం కరకట్ట నిర్మాణ పనులను చేపట్టాలి. ఇప్పటికే పలుమార్లు పోలవరం ముంపు పై అధ్యయనం చేసిన అధికారులు భద్రాచలానికి బ్యాక్ వాటర్ ముంపు ఉంటుందని స్పష్టం చేశారన్నారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న స్లూయిజ్లను మరమ్మత్తులు చేసి ప్రతిస్లూయిజ్ వద్ద జంబో మోటార్లను ఏర్పాటు చేయాలనారు. ప్రధానంగా సుభాష్‌నగర్ వద్ద అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముంపుపై ప్రభుత్వం సకాలంలో స్పందించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తాం అని మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

**ఆదివాసి హక్కులను కాలరాస్తున్న పాలకులు.......!**

మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావు

దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలనలో ఆదివాసి హక్కులు కాలరాయపడుతున్నాయి అని డాక్టర్ మిడియం బాబురావు ఆరోపించారు. గిరిజనులను అడవులకు దూరం చేసే కుట్రలు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. బాక్సైట్ మైనింగ్ తవ్వకాల కోసం కార్పొరేట్ రంగాలవారి ప్రయోజనాల కోసం ఆదివాసి ప్రజలను అడవులకు దూరం చేసే కుట్రలను మోదీ సర్కార్ చేపట్టిందని ఆరోపించారు. షెడ్యూల్ ఏరియాలలో ఆదివాసీ హక్కులు చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు. ఐటీడీఏలకు నిధులను కోత పెట్టి నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారు అని అన్నారు. ఆదివాసి ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వటంలో గత పాలకుల విధానాలని నేటి పాలకులు కొనసాగించడం దురదృష్టకరమని అన్నారు. పోడు భూముల సమస్యపై 13 తారీకున జరిగే చలో ఐటిడిఏ కి పెద్ద సంఖ్యలో ఆదివాసి పోడుదారులు తరలిరావాలని మిడియం బాబురావు పిలుపునిచ్చారు.

**వి బి జి రాంజీ బిల్లుతో గ్రామీణ పేదలకు నష్టం**

ఉపాధి హామీ చట్టం స్థానాన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకంతో గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోతున్నారని మిడియం బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్లో ఆ పథకాన్ని అమలు చేయమని చెప్పిన తెలంగాణ రాష్ట్ర సర్కార్ కేంద్ర పెద్దలు ఒత్తిడికి తలొగ్గి తెలంగాణలో బి బి జి రామ్ జి అమలు చేయడం దుదృష్టకరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని డాక్టర్ మిడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ పత్రికల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ .జే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి .నర్సారెడ్డి , కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట్ రామారావు, డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై

# రైతులకు అవగాహన సదస్సు

- అధ్యక్షత వహించిన ఐఆర్డిఏ ఫౌండేషన్ చైర్మన్ పోలిమెట్ల విజయకుమార్
- జ్యోతి రెడ్డి దూదిపాల ఆధ్వర్యంలో రైతులకు ఉచిత వేస్ట్ డీకంపోజర్ పంపిణీ



**మణుగూరు, విశాల భారతి :**

ఏడూళ్ళ బయ్యారం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జ్యోతి రెడ్డి దూదిపాల ఆధ్వర్యంలో రైతులకు ఉచిత వేస్ట్ డీకంపోజర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామీణ స్థాయిలో విస్తరించడం, భూసారాన్ని పరిరక్షించడం, రైతుల సాగు వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏడూళ్ళ బయ్యారం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐఆర్డీఏ ఫౌండేషన్ చైర్మన్ పొలిమేట్ల వినయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగిన అనేక మంది రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రకృతి వ్యవసాయమే భారత వ్యవసాయ భవిష్యత్తుకు శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. భూసార పరిరక్షణకు, రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించి తన గ్రామాన్ని ఆదర్శ ప్రకృతి వ్యవసాయ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా సైనో ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున, ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ వ్యవస్థ ప్రాంతీయ మండలి ప్రతినిధి శాస్త్రి జంధ్యాల రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, భూమిలో సూక్ష్మజీవుల పాత్ర, రసాయన ఎరువులు, పురుగుమందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ ధృవీకరణ విధానం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లక్ష్యాలు, కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతత పెరగడమే కాకుండా, సాగు వ్యయం తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి స్థాయి నుంచి ప్రపంచ స్థాయి సాఫ్ట్‌వేర్ సంస్థ సీఈఓగా ఎదిగి లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచిన శ్రీమతి జ్యోతి రెడ్డి దూదిపాల, జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వేస్ట్ డీకంపోజర్‌ను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. వ్యవసాయ వ్యర్థాలను విలువైన సేంద్రియ ఎరువుగా మార్చడంలో, నేలలోని సూక్ష్మజీవుల వృద్ధిని పెంచడంలో, భూమి సారవంతతను మెరుగుపరచడంలో, రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో పంటల దిగుబడి, నాణ్యతను పెంచడంలో వేస్ట్ డీకంపోజర్ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా వివరించారు. జ్యోతి రెడ్డి దూదిపాల మాట్లాడుతూ, రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రైతు కుటుంబంలో పుట్టి, రైతు కూలిగా జీవితం ప్రారంభించి, అనంతరం ప్రపంచ స్థాయి సాఫ్ట్‌వేర్ సంస్థ సీఈఓగా ఎదిగిన తన ప్రయాణం ప్రతి రైతు కుటుంబానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయం, భూసార పరిరక్షణ, రైతు శిక్షణ, సహజ వ్యవసాయ ఉత్పత్తుల ఉచిత పంపిణీ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రారావు వాసుబోయిన సర్పంచ్, సందీప్ రెడ్డి గంగిరెడ్డి ఉపసర్పంచ్, తాతారావు సహాయ వ్యవసాయ సంచాలకులు, వెంకటేశ్వరరావు, లలిత, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## అఖిల్‌కు సమంత

# స్పెషల్ విషెస్

అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు రావడంతో సినీ పరిశ్రమ నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ సమంత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినిమా విడుదల రోజునే 'లెనిన్' ట్రైలర్‌ను షేర్ చేస్తూ చిత్ర బృందానికి ఆమె బెస్ట్ విషెస్ తెలియజేయడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత తన పోస్ట్‌లో.. ఇప్పటికే బ్లాక్‌బస్టర్ వైబ్స్ కనిపిస్తున్నాయి. మొత్తం టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపింది. ముఖ్యంగా అఖిల్‌కు కూడా విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె చేసిన ఈ పోస్ట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చినప్పటికీ, వృత్తిపరంగా పరస్పరం ప్రోత్సహించుకోవడం మంచి పరిణామమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.ఇటీవల సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమా గురించి 'లెనిన్' ప్రమోషన్స్‌లో అఖిల్ కూడా సానుకూలంగా స్పందించారు. షూటింగ్ పనుల్లో బిజీగా ఉండటంతో ఇంకా సినిమా చూడలేదని చెబుతూ, లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో యాక్షన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం తనకు నచ్చిందని, సమంతకు మంచి విజయం దక్కడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అఖిల్ సినిమాకు సమంత కూడా అదే తరహాలో శుభాకాంక్షలు తెలియజేయడంతో ఇద్దరి మధ్య ఉన్న పరస్పర గౌరవం మరోసారి హైలైట్ అయింది. గతంలో అక్కినేని కుటుంబంతో సమంతకు ఉన్న అనుబంధం గురించి తరచూ చర్చ జరుగుతుంటే, ఈ పోస్ట్‌తో ఆ చర్చకు మరింత ఊతం లభించింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.